


# లక్ష మందితో 'ధన్యవాద్ సభ'

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించనున్నారు. అనంతరం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సభలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. ఈసారి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా బీజేపీ తీసుకుంది. ఇందులో భాగంగానే అనేక దశాబ్దాల రైతుల ఎదురుచూపు, ఏకైక డిమాండ్ పసుపు ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై కీలక ప్రకటన చేసిన మోడీ నిజామాబాద్‌లో శంకుస్థాపన చేయనున్నారు. ఇక్కడే రెండు వేదికలు ఏర్పాటు చేయగా, ఒక వేదికపై రాజకీయ, మరో వేదికపై అధికారిక ప్రసంగాలు చేసే అవకాశం వుందని తెలుస్తోంది. నిజామాబాద్‌లో జరిగే మోడీ సభను 'ధన్యవాద్ సభ'గా జరపనున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలతో పాటు కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

### రూ.8 వేల కోట్ల పనులకు శంకుస్థాపన

నిజామాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ రూ.8,021 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఎన్టీపీసీలో నూతంగా నిర్మించిన 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించి తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తారు. రూ.1,369కోట్లతో నిర్మించిన హెల్త్ సెంటర్స్‌కు మోడీ భూమి పూజ చేస్తారు. ఇందూరులో హెల్త్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు, రూ.1,300కోట్లతో 493 బస్తీ దవాఖానలు, క్రిటికల్ కేర్ సెంటర్లను ప్రధాని ప్రారంభించనున్నారు. 20 జిల్లా కేంద్రాల్లో ఉన్న 50 పడకల ఆస్పత్రుల్లో క్రిటికల్ కేర్ బ్లాకులను నిర్మించనున్నారు. అలాగే రూ.305 కోట్లతో 340 కిలోమీటర్ల మేర విద్యుదీకరణ పూర్తయిన రైల్వే లైన్లను మోడీ ప్రారంభించనున్నారు.

# గ్యారెంటీలు నమ్మకండి

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఏనాడూ మూడు గంటల కరెంట్ ఇవ్వలేదు. 24 గంటల కరెంట్ వస్తలేదని కోమటిరెడ్డి అంటున్నాడు. 24 కరెంట్ వస్తే రాజీనామా చేస్తానని అంటున్నాడు. అనుమానం ఎక్కువుంది కదా.. మీరు, మీ కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వస్తారో అక్కడికి రండి. బస్సులు మేం పెడుతాం. ఖర్చు మాదే. సూర్యాపేట జిల్లాలోని లేదా రాష్ట్రంలోని ఏ గ్రామానికి పోతారో మాకు అభ్యంతరం లేదు. ఏ టైంకు పోతారో పోండి. అందరూ మంచిగా లైన్లో నిలబడి కరెంట్ తీగలను గట్టిగా పట్టుకోండి. కరెంటో వస్తుందో లేదో తెలిసిపోతది. దేశానికి దరిద్ర్యం కూడా పోతది. ఈ సిపాయిలు ఇది వరకు ఏదో పీకి పందిరి వేసింద్రు అంటా.. మేం వచ్చి చెడగొట్టమటా. కరెంట్, మంచినీళ్లు ఇవ్వలేని ముఖాలు. సాగునీరు, కరెంట్, మంచినీరు ఇచ్చి కేసీఆర్ బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళు న్నారు. తిన్నది అరగక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్ ఆరిపోయే దీపం లాంటి దిక్కుమాలిన పార్టీ..**

150 ఏండ్ల కింద పుట్టిన కాంగ్రెస్ పార్టీకి వారెంటీ లేకుండా పోయిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదు. కాంగ్రెస్ పార్టీ ఆరిపోయే దీపం లాంటి దిక్కుమాలిన పార్టీ. ఎటువడితే అటు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రూ. 200 పెన్షన్ ఇవ్వలేనోడు.. ఇప్పుడు 4 వేల పెన్షన్ ఇస్తామంటే నమ్ముదామా..? నమ్మి ఆగం కావొద్దు.. ఆరు దశాబ్దాల పాటు ఆగం చేసినోళ్లు.. ఆరు గ్యారెంటీలు అని డైలాగులు కొడితే నమ్మి మోసపోదామా? వాళ్ల కంటే ఎక్కువ పనులు చేశాం సూర్యాపేటలో అని కేటీఆర్ తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో 60కిపైగా ప్రాంతాల్లో ఎన్ఐఏ తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోమవారం ఉదయం టెక్కలి మండలం తొలుసూరుపల్లి పంచాయతీ మున్సబ్ పేటలో కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకరరావు ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఈ స్వాదాలు కులనిర్మూలన పోరాట సమితి బ్యానరు, లెటర్ ప్యాడ్, సెల్ ఫోన్, దళితులు తరుపురన పిర్యాదు చేసిన దరఖాస్తులు సీజ్ చేసినట్లు సమాచారం. అయితే ఇటీవలన అంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకరరావు అరెస్టు చేయడం పాఠకులకు విదితమే. ఎమైనా నక్సల్స్ సత్సంబంధాలు ఉన్నాయని అనుమానంతో ఈ స్వాదాలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రభాకరరావు ఈనెల అక్టోబరు 25 తేదీన హైదరాబాద్ నేషనల్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయానికి హాజరు కావాలని నోటిసులు ఇచ్చారని ప్రభాకరరావు తెలిపారు.

హైదరాబాద్‌లో భవాని, న్యాయవాది సురేశ్ ఇళ్లలో ఎన్ఐఎ అధికార తనిఖీలు చేపట్టారు. వరంగల్‌లోని హంటర్ రోడ్డులో చైతన్య మహిళా మండలి సభ్యులు అనిత, శాంతమ్మ ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో ఎల్లంకి వెంకటేశ్వర్లు, తిరుపతిలో క్రాంతి చైతన్య ఇండ్లలో ఎన్ఐఏ అధికారులు తనిఖీ చేశారు.

గుంటూరు జిల్లా పొన్నూరులో ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ వైద్యుడు, జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు రాజారావు ఇంట్లో ఈరోజు వేకువజాము నుంచే తనిఖీలు చేస్తున్నారు. కామామానులో మండలం కొండపాటూరులోని తమలపాకుల సుబ్బారావు నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. పౌరహక్కుల సంఘం నేత రాజారావుకు సన్నిహితంగా ఉండే సుబ్బారావు, ప్రజాతంత్ర పార్టీ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. ఆయన మావోయిస్ట్ సానుభూతిపరుడనే అనుమానంతో సోదాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనంతపురం బిందెల కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కుల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ఇంట్లో ఎన్ఐఎ సోదాలు జరుగుతున్నాయి.

# అక్టోబర్ 13 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు




హైదరాబాద్ అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: దసరా పండుగకు ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అన్ని ఏర్పాట్లు చేస్తోంది. బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అక్టోబర్ 13 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక బస్సుల్లో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని సంస్థ కల్పించింది. అక్టోబర్ 22న సద్దుల బతుకమ్మ, 23న మహార్ణవమి, 24 దసరాకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో.. ఆయా రోజుల్లో అవసరాన్ని బట్టి మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. హైదరాబాద్ లో ప్రధాన బస్టాండ్లైన ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్ తో పాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్ బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడిపించనుంది. పండుగ రోజుల్లో ఎంజీబీఎస్–ఉప్పల్, ఎంజీబీఎస్–జేబీఎస్, ఎంజీబీఎస్–ఎల్బీనగర్ మార్గాల్లో ప్రతి 10 నిమిషాలకో సిటీ బస్సును అందుబాటులో ఉంచనుంది. అక్టోబర్ 21 నుంచి 23 వరకు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రెగ్యూలర్, స్పెషల్ సర్వీసులను ఎంబీజీఎస్ నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి నడపాలని సంస్థ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, మాచర్ల వైపునకు వెళ్లే బస్సులు సీబీఎస్ నుంచి బయలుదేరుతాయి. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వేళ్లేవి జేబీఎస్, పికెట్ నుంచి వెళ్తాయి. వరంగల్, హన్మకొండ, జనగామ, పరకాల, నర్సంపేట, మహబుబాబాద్, తొర్రూరు, యాదగిరిగుట్ట బస్సులు ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్ నుంచి నడుస్తాయి. విజయవాడ, విజయనగరం, గుంటూరు, విశాఖపట్నం బస్సులు ఎల్బీనగర్ నుంచి బయలుదేరుతాయి. మిగతా సర్వీసులు యథావిధిగా ఎంజీబీఎస్ నుంచే నడుస్తాయి. బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం 5265 ప్రత్యేక బస్సులను నడపాలని టీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. అక్టోబర్ 13 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక సర్వీసులన్ని నడుస్తాయి. గత దసరాకు 4280 ప్రత్యేక నడపగా.. అందులో 239 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ కల్పించాం. గత దసరా కన్నా ఈ సారి దాదాపు 1000 (20 శాతం) బస్సులను అదనంగా నడుపుతున్నాం. ముందస్తు రిజర్వేషన్ సర్వీసులను కూడా 535కి పెంచాం. ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ఏర్పాట్లు చేయడం జరిగింది. రెగ్యూలర్ సర్వీసుల మాదిరిగానే ప్రత్యేక బస్సులకు సాధారణ చార్జీలనే సంస్థ వసూలు చేస్తుంది. స్పెషల్ సర్వీసులకు ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయడం లేదు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంది. ఈ ప్రత్యేక సర్వీసులను ఉపయోగించుకుని క్షేమంగా, సురక్షితంగా ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థైన టీఎస్ఆర్టీసీ కోరుతోంది." అని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. ఈ ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ tsrtconline.inలో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ యూత్ సభ్యులు



ఖమ్మం అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఖమ్మం నగరానికి చెందిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని యూత్ సభ్యులు సుమారు 200మంది పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ



సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకునికి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే బ్యాక్ లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేస్తామన్నారు. పార్టీలో చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని అనుచరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువకులందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ సభ్యులు పొంగులేటిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

# నిరుపేదలకు అండగా టీడీపీ

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**



పరిగి ఈరోజు ప్రతినిధి: నియోజకవర్గం చౌడాపూర్ మండలం. బంగారంపల్లి గ్రామనికి చెందిన. జర్పుటి యెల్లమ్మ .అనే మహిళా అనారోగ్యం తో మృతి చెందిన . విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పరిగి టిడిపి ఇంచార్జ్ కాసాని విరేష్ ముదిరాజ్ గారి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు. మాసయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంభానికి తక్షణ ఆర్థిక సహాయంగా వారి యొక్క కుటుంబ నికి రూ. 5 వేలు ఆర్థికసహాయాన్ని అందించారు. నిరుపేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని యూవసేన సభ్యులు. బంగారంపల్లి చెన్నయ్య. వెంకట్రాములు. ఆంజనేయులు చెన్నయ్య. రవి. హరీష్. నవీన్ అంజి శ్రీను మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ఉన్న మీడియాను రక్షించుకుందాం

## మీడియా కమిషన్ ఏర్పాటు చెయ్యాలి

## మీడియా మరియు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తేవాలి

## అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు జారీ చెయ్యాలి

## రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే ఆందోళన విజయవంతం






హైదరాబాద్: అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: వివిధ డిమాండ్లతో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) చేపట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా, గాంధీ జయంతి రోజైన సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని 122 కేంద్రాల్లో వేలాది మంది జర్నలిస్టులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

మహాత్మునికి నివాళి

గాంధీ జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ లోని ఎంజి రోడ్డులో గల మహాత్మాగాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ పూలవమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐజేయూ డిమాండ్ల వినతి పత్రాన్ని అక్కడ ప్రదర్శించారు.

గవర్నర్ కు వినతిపత్రం

టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డిల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సోమవారం నాడు రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ కు వినతి పత్రాన్ని అందించింది. దేశంలో మీడియా మరియు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తేవాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు జారీ చేయాలనే డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ప్రతినిధి బృందానికి గవర్నర్ హామీ ఇచ్చారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ. మాజీద్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి కే.మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరహా దిన పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబులు ప్రతినిధి బృందంలో ఉన్నారు.

అంబెడ్కర్ సర్కిల్ లో ధర్నా

ట్యాంక్ బండ్ అంబేడ్కర్ సర్కిల్ వద్ద టీయూడబ్ల్యూజే, హెచ్.యూ.జేల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ మాట్లాడుతూ మీడియా సంస్థలు మరియు జర్నలిస్టుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్ష్య సాధింపు ధోరణిని మానుకోవాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను హరించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. అలాగే జర్నలిస్టుల సౌకర్యాలను రద్దు చేసే చర్యలకు స్వస్తి పలకాలని విరాహత్ సూచించారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్ లు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తేవాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. దాడులను అరికట్టేందుకు దేశంలో మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే.మహిపాల్ రెడ్డి, యూసుఫ్ బాబు, ఏ.రాజేష్, షౌకత్ హమీద్, చారీ, శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, సాజిదా సికందర్, యూసుఫోద్దీన్ ఖాద్రీ, నసీరుద్దీన్ ఖాద్రీ, ప్రతిభ, గౌస్, అశోక్, వెంకటయ్యలతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా నలుమూలల

## నేషనల్ హైవేల ఘనత బిజెపి పార్టీదే: సత్యనారాయణ

వైరా డివిజన్ అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: సింగరేణి మండల పరిధిలో బిజెపి పార్టీ కార్యాలయం నందు ములుగులో వనదేవతలు సమ్మక్క సారాలమ్మ పేరుతో 900 కోట్ల రూపాయలతో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు నరేంద్ర మోడీ ప్రకటించడం పట్ల పార్టీ కార్యాలయం నందు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సభలో నరేంద్ర మోడీ ప్రకటించిన పసుపు బోర్డు గిరిజన యూనివర్సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి పనులు సుమారు 13,500 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ సమావేశాలలో మహిళలకు 33 శాతం కేటాయించడం పట్ల మహిళా బిల్లు ఆమోదించడం మహిళలు పూర్తిస్థాయిలో అధికారం దక్కించుకోవడం జరుగుతుందని నారాశక్తి వారి బిల్లు ఆమోదించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రైతుకు ఎంఎస్పి నిధుల నుంచి 27 వేల కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఈ ఘనత నరేంద్ర మోడీది అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోడీ భారీ నిధులు కేటాయించి అభివృద్ధి శ్రీకారం చుట్టారని కెసిఆర్ నరేంద్ర మోడీ ఏమి చేశారంటూ అనడం సిగ్గు సేటు అని అన్నారు. రాజకీయాలు సభలో ఎప్పుడు కూడా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే ప్రధానమంత్రి ఏమి చేశారని అడుగగా ఖమ్మం జిల్లాలోనే



బిజెపి అభివృద్ధి కండ్లకు కనబడుతుందని ఖమ్మం, కోదాడ నేషనల్ హైవే రోడ్డు 1400 కోట్ల రూపాయలతో, ఖమ్మం సూర్యాపేట 1200 కోట్ల రూపాయలు తో, ఖమ్మం జిల్లా నుండి కోదాడ జిల్లాకు నేషనల్ హైవే, ఖమ్మం దేవరకొండపల్లి, ఖమ్మం నుండి వరంగల్ నేషనల్ హైవే మంజూరు చేయడం ఖమ్మం 12,500 కోట్ల రూపాయలు ఖమ్మం జిల్లాలోనే నేషనల్ హైవే రూట్ ల నిధులు కేటాయించడం ప్రధాని నరేంద్ర మోడీ గణతేనని చెప్పారు. అదేవిధంగా గిరిజన సమాజం కోసం గిరిజనులను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుకే పడుకున్నారు తప్ప గిరిజనల అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. గిరిజనులను రాజ్యాధికారం కి దూరంగా ఉంచారని ఆ ఘనత కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ రాష్ట్రపతిగా ద్రౌపతి మర్మూ ని గిరిజన మహిళగా అవకాశం దక్కిందని గిరిజన సమాజం మొత్తం సంతోషం వ్యక్తపరిచారని అన్నారు. గిరిజన మహిళకు రాష్ట్రపతిగా అవకాశం ఇచ్చారంటే కేవలం బిజెపి పార్టీ ఘనతనని అన్నారు. గిరిజనులు రాజకీయంగా కాగానే సామాజికంగా అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని అభివృద్ధి చెందుతున్నారని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నరేంద్ర మోడీ పేద వ్యక్తి కావడం వల్లనే గిరిజన యూనివర్సిటీని 900 కోట్ల రూపాయలతో గిరిజన సమాజం కోసమే ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాల కోసం మంజూరు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

**తెలంగాణకు బిజెపి ప్రభుత్వం ఇన్తున్న నిధులు: గళ్ళ సత్యనారాయణ**

గ్రామపంచాయతీ నిధులు ప్రతి పైసా కేంద్ర నిధులు, గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం, వైకుంఠధామాలు, గ్రామంలో చెట్ల పెంపకం పారిశుద్ధ్య నికి, గ్రామాల్లో ఎల్ఈడి లైట్స్ సిసి రోడ్ల మంజూరు కు, అర్హులైన ప్రతి ఇంటికి బాత్రూంలో నిర్మాణం, రైతులకు రైతు వేదికలు, రైతులకు కల్లాల ఏర్పాటు, డబల్ బెడ్రూమ్స్ నిధులు మంజూరు, త్రిపుల్ తలకు రద్దు 370 ఆర్టికల్ రద్దు, పీఎం జేజేవై ద్వారా రెండు లక్షల సాధారణ ప్రమాద బీమా సౌకర్యం, బేటి బచావో బేటి బడవు మహిళలకు సౌకర్యం, టిఆర్ఎస్ పార్టీ పంచాయతీల అకౌంట్లో ఫ్రీజ్ చేస్తే గ్రామాల స్వయం అభివృద్ధి కోసం నూతన అకౌంటు ఓపెన్ చేయడం కేంద్ర నిధులు నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్లో వేయడం, అసంఘటిత కార్మికులకు రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం, సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లలకు, రైతులకు ఫసల్ భీమ యోజన పకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే, ఉచితరేషన్ బియ్యం, గర్భిణీ మహిళలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తుంది, ప్రభుత్వ పాఠశాలలో విద్యకు మధ్యాహ్న భోజన సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వైద్యం, పీఎం కిసాన్ యోజన ఎకరానికి 6000 ఒక సంవత్సరానికి, కరోనా వ్యాక్సిజన్ ఉచితం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం, జన్ధన్ ఖాతా జీరో అకౌంట్, యువత శ్వాసక్తి పై ముందుకు వెళ్లాలని ఎలాంటి కూచికత్తు లేకుండా అర్హత ఉన్న వారికి ముద్ర లోన్, వచ్చు కారులకు చేప పిల్లల పంపిణీ, మహిళల కోసం ఉజ్వల గ్యాస్ యోజన, వర్షపు నీరు నెలలు ఉండడానికి గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు, కేంద్ర నిధులతో గొర్రెల పంపిణీ, మన ఊరు మనబడి కార్యక్రమానికి కేంద్ర నిధులు నూతన పాఠశాలలు, బెంచీలు, వంట గదులు, భోజన శాలల నిర్మాణం, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఒక యూరియా బ్యాగ్ పై దాదాపు 3000 గ్రోమోర్ బ్యాక్ పై దాదాపు 2500 రాయితీస్తోంది, విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తిదారులకు చేయూత, గ్యాస్ ధర 400 రూపాయల తగ్గింపు, మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తన వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తూ తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుందని రైతులకు అనేక రాయితీలు ఇస్తున్న బిజెపి సర్కార్ నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బుఖ్య శ్యాంసుందర్ నాయక్, కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, గిరిజన మచ్చ అధ్యక్షులు రవిరాథోడ్, బీపీ నాయక్, రామ్మూర్తి, సుజాత, వినోద్, మల్లేష్ రమేష్, నారాయణ, రఘు, మాన్సింగ్ పాల్గొన్నారు,

## జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి డివిజన్ పరిధిలోని గాంధీ నగర్లో జాతిపిత మహాత్మా గాంధీజీ 154 జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం శాంతి కి మార్గదర్శి అని గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు, దేశం అంతటిని ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్రాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించి తన చివరి శ్వాస వరకు శాంతి అహింసా మార్గాలను ప్రచారం చేశారు. బడుగు బలహీన అభ్యున్నతి కృషిచేసిన వ్యక్తి అని,అహింస మార్గంలోనే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించింది మన "గాంధీజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంల వెల్ఫేర్ అసోసియేషన్ అద్యేక్షులు జల్దా రాఘవులు, మాజీ వైస్ చైర్మన్ జైరాం, డివిజన్ అద్యేక్షులు శంకరయ్య, అబ్దుల్ ఖదీర్, లక్ష్మీనాథ్, సయిద్ రషీద్, మఖ్సూద్ అలీ, వేణు యాదవ్, చింతయ్య, బాలు నేత, ఎల్లయ్య, శ్రీనివాస్, నీలగిరి, ఖాజా భాయ్, రహీం, అహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు



వైరా డివిజన్ అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ తో పాటే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన అధికారులు షెడ్యూల్ విడుదల చేయకుండా తాత్సారం చేస్తున్నారని,గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా, తక్షణమే బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో అక్టోబర్ 4న తలపెట్టిన చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతులు లేక గిరిజన విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. పాఠశాలల్లో పర్యవేక్షణ లేక ఉపాధ్యాయులు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల లు ప్రారంభించి 13 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఒక్క పోస్టు మంజూరు చేయకుండా సిఆర్టిలతో, డిప్యూటేషలపై నడపడం బాధాకరమన్నారు. తక్షణమే కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు నూతన పోస్టులు మంజూరు చేయాలని,పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,జిపిఎస్ ఉన్నత పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలకు ఏఎన్ఎంలను, కంప్యూటర్ ఫ్యాకల్టీని, స్కావెంజర్లను నియమించాలని, సిఆర్టిల సర్వీసును క్రమబద్ధీకరించాలని, వారికి టైం స్కేల్ ఇవ్వాలని,రాష్ట్రంలో మిగిలిన హాస్టల్స్ ను కన్వర్టెడ్ ఆశ్రమం పాఠశాల మార్చాలని,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్, పీఈటీ పోస్టులు అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని,గిరిజన పాఠశాలల్లో విద్యార్థుల వైద్య నిమిత్తం కోసం అడ్వాన్స్ మెడికల్ గ్రాంటు ఇవ్వాలని,పెంచిన మెస్ చార్జీలకు సపోర్టింగ్ ఆర్డర్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ అక్టోబర్ 4వ తేదీన నిర్వహించే చలో గిరిజన సంక్షేమ భవన్ కార్యక్రమానికి సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం. నాగేశ్వర రావు, బి.మంగీలాల్ కోశాధికారి గంగాధర్, ఉపాధ్యాయులు రాంబాబు, తార, పద్మ, సక్రాం మాన్‌సింగ్, వీరన్న, సక్రాం, వెంకటేశ్వర్లు నెహ్రూ తులసీ దాస్ జయరమణి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి ఆశా వర్కర్ల వినతి పత్రం



వైరా డివిజన్ అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: తమ సమస్యలు పరిష్కరించాలని గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి ఆశ వర్కర్లు నిర్వహిస్తున్న డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విగ్రహానికి సమర్పించారు .ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర నాయకురాలు వాంకుడోత్ కమల ,జంగా కళ్యాణి వై రాధ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని పోరాడుతున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించకపోవడం ప్రజల ఆరోగ్యం పట్ల, ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సమస్యలు పరిష్కరించకపోగా ఎర్రన్నల మాటలు నమ్మవద్దు మంత్రి కేటీఆర్ అవాకులు చవాకులు పేలుతున్నారని ఇది దుర్మార్గం అని విమర్శించారు. ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓటమి ఖాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్ల సమస్యలైనా ఫిక్స్ వేతనం 18000, పిఆర్సి అమలు, 32 రకాల ఫైలు ప్రింట్ చేసి ఇవ్వడం, పిఎఫ్. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు. లేనియెడల సమస్యల పరిష్కారానికై ఆశ వర్కర్ల సమ్మెను ఉధృతం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమారి ,గోముతి, కమ్లి రాంబాయి, సరస్వతి, దేవకరణ ,అంజమ్మ, పద్మ, లక్ష్మి ,సరోజ ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



ఖమ్మం అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి పురస్కారించుకొని సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ గణేష్, టౌన్ ఏసీపీ హరికృష్ణ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ మహానీయుడికి ఇవే మా ఘన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సిఐలు సత్యనారాయణ, ఉదయ్ కుమార్, ఏవో అక్తరూనీసాబేగం, సెక్షన్ సూపరింటెంట్ జానకీరామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ, మినిస్ట్రీల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అందరూ సమాజం కోసం పాటుపడాలి




ఖమ్మం అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: ఖమ్మం పట్టణంలో ఓ ప్రైవేట్ హోటల్ నందు ఏ.సి.ఈ డియోసెస్ బిషప్స్ ల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంస్థ ఫౌండర్ ఆర్చ్ బిషప్ సిహెచ్ విజయ మోహన్ రావు హాజరైనారు . ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది బిషప్లు పాల్గొన్నారు . అనంతరం విజయ మోహన్ రావు మాట్లాడుతూ అందరూ సమాజం కోసం పాటుపడుతూ , ఐక్యత కలిగి , క్రమశిక్షణతో దేశ అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు . భారతదేశంలో మణిపూర్ రాష్ట్రంలో జరిగినటువంటి అల్లరులు పునరావృతం కాకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. మణిపూర్ సంఘటన అనంతరం అక్కడ సందర్శించి ఆర్థికంగా సహాయము అందించిన తెలుగు రాష్ట్రాల బిషప్ లు ప్రసాద్ , కోట, దయానంద్ , ప్రభాకర్ , నిర్మలా కుమార్ , కాంతారావు , పీటర్ నాయక్ , జెర్మియా , ప్రకాష్ లను శాలువాలతో సత్కరించారు. బోర్డు డైరెక్టర్ బిషప్. డా. ప్రవీణ్ , బిషప్ డా. సిహెచ్ ప్రమోద్ లు సహాయం చేసినందుకు వారిని అభినందించారు . యూత్. జి . శామ్యూల్ , షాలేం రాజు లను కూడా అభినందించారు . అనంతరం రెండు రాష్ట్రాల కమిటీలు , కన్వీనర్లు , బోర్డు డైరెక్టర్లు , కమిటీ మెంబర్లను ఏర్పాటు చేయటం జరిగింది .

## మైలవరంలో ఘనంగా జాతిపిత మహాత్ముని జయంతి



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,అక్టోబర్ 02 ఈరోజు ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీజీ జీవితం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మునికి జోహార్లు అర్పించారు. ముందుగా మైలవరంలోని నూజివీడు రోడ్డులో ఉన్న మహాత్ముని విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ సంఘర్షణలన్నీ అహింసతోనే పరిష్కరించుకోవాలనే మహాత్ముని బోధ, ఈ ప్రపంచంలోని ప్రతి పెద్ద, చిన్న సమస్య శాంతి, అహింసతో పరిష్కరించబడాలనే ఆయన ఆకాంక్ష ఎందరికో మార్గదర్శకమన్నారు. మనదేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్ముని కృషి అనిర్వచనీయమన్నారు. నిజాయితీతో కూడిన ఆయన పోరాట పటిమ ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందన్నారు. సీఎం జగనన్న కూడా మహాత్ముని కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం వాలంటీర్, సచివాలయ వ్యవస్థ స్థాపించి అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. మహాత్ముని అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

సంపాదకీయం

మంగళవారం 03, అక్టోబరు 2023

# గందరగోళ గవర్నర్లు

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం, ప్రజల చేత ప్రజలే పరిపాలించుకొనే ఒక ఉన్నతమైన పద్ధతి. ప్రజాస్వామ్యంలో ప్రజలే సమస్తం, సర్వం. ఇంకా చెప్పాలంటే ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వమే రాజ్యం చేస్తుంది. చేయాలి కూడా. అంతేకానీ, ఢిల్లీ నామినేట్ చేసిన గవర్నర్లు కాదన్నది ప్రజాస్వామ్యం అసలు అర్థం. ఇక మన దేశంలో గవర్నర్ల రాజకీయం చాలా గందరగోళంగా ఉన్నది.రాజ్యాంగబద్ధంగా నడవాల్సిన రాజ్‌భవన్లు రాజకీయాలకు అడ్డాగా మారడం ఈ దశాబ్దపు దరిద్రం కాక మరేమని విశ్లేషించాలి. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళిసై సౌందర్‌రాజన్, ఈ రాష్ట్ర గవర్నర్ అనే రాజ్యాంగ పదవికి అర్హులు ఎలా అవుతారనే ప్రశ్న ఈ సందర్భంగా తలెత్తడం సహజమే. స్వరాష్ట్ర ఉద్యమ నాయకులు, బలహీనవర్గానికి చెందినవారు తెలంగాణ సమాజానికి నిర్విరామంగా సేవలందించిన డాక్టర్ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా (గవర్నర్ కోటాలో) అర్హులు కారని స్వయంగా గవర్నరే చెప్పడం హాస్యాస్పదం. ఈ పరిణామం పూర్తిగా బలహీనవర్గాలకు చెందిన నిస్వార్థపు నాయకులపై కత్తి కట్టడంగానే అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యను తెలంగాణ సమాజం ఏ మాత్రం హర్షించదు. అసలే స్వాగతించదు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన జూలై 31న సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి, గవర్నర్ కోటాకు సరితూగే దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎంపిక చేసి, వారి పేర్లను రాజ్‌భవన్ (రాష్ట్ర గవర్నర్ కార్యాలయం)కు పంపించింది. అయితే, ఆ ఇద్దరికీ రాజకీయ నేపథ్యం ఉన్నదని, ఈ కారణంగానే వారి అభ్యర్థిత్వాలను తిరస్కరిస్తున్నానని గవర్నర్ తమిళిసై అధికారిక ప్రతిస్పందనలో పేర్కొనటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. గవర్నర్ తమిళిసై నిర్ణయం రాష్ట్ర రాజకీయవర్గాల్లో తీవ్ర అసంతృప్తి రేపుతున్నది. రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజకీయాలు చేయటమే పరమావధిగా తమిళిసై వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. గవర్నర్ పదవి చేపట్టేముందు ఫక్తు రాజకీయ పదవిలో ఉన్న తమిళిసై రాజకీయాల్లో ఉన్నందునే ఇద్దరి అభ్యర్థిత్వాలను తిరస్కరించడం అవకాశవాదానికి పరాకాష్ఠగానే భావించాలి. 'రాజకీయ నాయకులను ఎమ్మెల్సీలుగా ఎలా నియమిస్తారు?' అని ఆమె వ్యాఖ్యానించడం విడ్డూరం. రాజకీయ నాయకులు రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవికి అనర్హులని సర్కారియా కమిషన్ సుస్పష్టం చేసినా నవ్విపోదురుగాక నాకేటి అన్నట్టు తమ పార్టీల నేతలను అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ యథేచ్ఛగా గవర్నర్లుగా నియమిస్తున్న, నియమించిన చరిత్ర ఉన్నది. రామ్‌లాల్, కుముద్‌బెన్ జోషి లాంటివాళ్లను కాంగ్రెస్ పార్టీ నియమిస్తే, అదే బాటలో తమిళిసైను బీజేపీ నియమించింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేసి, ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన తమిళిసైని గవర్నర్‌గా నియమించటం ఎంతవరకు సబబు అనేది ప్రశ్న. రాజ్‌భవన్‌ను బీజేపీ అడ్డాగా చేసుకొని రాజకీయాలు చేయటమే గవర్నర్ గిరీ అన్నట్టుగా తమిళిసై వ్యవహరిస్తున్నారనేది తెలిసిందే.ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణ ఆవిర్భావం తర్వాత కానీ దాదాపుగా ఏ గవర్నర్‌తోనూ సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎలాంటి వివాదాల్లేవు. కానీ ప్రస్తుత గవర్నర్ తమిళిసై ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి కిరికిరీలు పెడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు, కేంద్ర ప్రభుత్వానికి వారధిగా ఉంటానంటూనే ఆమోదయోగ్యం కాని రాజకీయం చేస్తున్నారు. అందుకు తమిళిసై పలు సందర్భాల్లో చేసిన ఆరోపణలే నిదర్శనం. ప్రభుత్వం ఎంతో సంయమనంతో వ్యవహరిస్తున్నప్పటికీ రాజకీయ నేతలాగే గవర్నర్ వ్యాఖ్యానిస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా రాష్ట్రాల్లో గవర్నర్ పేరుతో పాలన నడుస్తుంది. అంతేకానీ, సదరు గవర్నర్‌కు ఎలాంటి కార్య నిర్వాహక అధికారాలు ఉండవన్న విషయం ఆమెకు తెలియదా? పాలనంతా క్యాబినెట్ సూచన మేరకే చేయాలి, చేయాల్సిందే. అదే మన రాజ్యాంగ పెద్దల ఆలోచన.ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు ఒక సమస్యతో వ్యవహరించేటప్పుడు తమ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ శత్రువైఖరి కలిగి ఉండరాదు. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచన కూడా అదే. ప్రభుత్వం ఏదైనా తప్పు చేసిందా?అంటే మన గవర్నర్ దగ్గర జవాబు లేదు. గతంలో, రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీజైల్‌సింగ్ కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను తిరస్కరిస్తూ ఉండేవారు. కోపగించిన రాజీవ్ ప్రభుత్వం జైల్‌సింగ్‌ను విదేశాలు వెళ్లేందుకు అనుమతించలేదు. వేరే ఇతర పర్యటనలకూ అనుమతి నిరాకరించింది. జైల్‌సింగ్ కాంగ్రెస్ సీనియర్ నేత. మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నమ్మిన బంటుగా ఆయనకు పేరుండేది. అటువంటి వ్యక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండగానే అవమానించిం ది. కానీ తెలంగాణ ప్రభుత్వం అందుకు పూర్తి భిన్నం. అయినప్పటికీ గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వంపై ఇంకా అనవసర ఆరోపణలు చేయడం, అవసరం లేని దాడిని కొనసాగించడం అర్థరహిత చర్యలే. గవర్నర్ ఇలాంటి అంశాలు, పనులు ఎంత ఎక్కువ చేస్తే అంత ఎక్కువగా ఆ పదవికి ఉన్న ఔన్నత్యాన్ని పోగొట్టుకున్నట్టే అవుతుందని తెలుసుకోవాలి. తమిళిసై పదవిలోకి వచ్చిననాటి నుంచి చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలన్నీ తెలంగాణ ప్రాంత ఆకాంక్షలు, అస్తిత్వం మీద దాడిగానే భావించాల్సి ఉంటుంది. అయితే, ఈ ప్రాంతంపై దాడిని ఎప్పుడూ తెలంగాణ ప్రజానీకం హర్షించదని సరైన సమయంలో, సరైనవిధంగా బదులిస్తుందన్న విషయాన్ని తమిళిసై గుర్తుంచుకోవాలి.

# గాంధీ బాటలో నడిస్తేనే అభివృద్ధి



ఏ ఆయుధమూ లేకుండా కేవలం అహింసా సిద్ధాంతంతో క్రూరమైన ప్రభుత్వం మెడలు వంచవచ్చని నిరూపించిన ఏకైక మహనీయుడు మహాత్మాగాంధీ. గాంధీజీ వంటి మహనీయుడు రక్తమాంసాలతో ఈ భూమ్మీద నడయాడాడంటే ముందు తరాల వారికి నమ్మశక్యం కాదని ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అన్నారు. కులమత విద్వేషాలు, అవినీతి, స్వార్థం పెరిగిపోతున్న ఈ కాలంలో గాంధీజీ సిద్ధాంతాలను పాటించడం తప్ప దేశ సమైక్యతకు, సమగ్రతకు, పురోభివృద్ధికి మరో మార్గం లేదన్న విషయాన్ని మనమంతా గ్రహించాలి. గాంధీజీ జయంతి నేపథ్యంలో ఆయన బోధనలను మరోసారి గుర్తుకు తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఈనాడు మనదేశంలో ఏర్పడింది.జాతీయోద్యమంలో పాల్గొన్న ఏ నాయకుడి గురించైనా అభిప్రాయ భేదాలు ఉండవచ్చు కానీ, పార్టీలకతీతంగా, మతాలకతీతంగా భారతీయులందరూ మహాత్మాగాంధీని జాతిపితగా ఈనాటికీ గౌరవిస్తున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, కరెన్సీ నోట్లపై ఆయన బొమ్మను ముద్రించి అత్యున్నత గౌరవాన్నిస్తున్నారు. మన దేశంలోనే కాదు, గాంధీజీ ప్రభావం పాశ్చాత్య దేశాల్లో సైతం ఉన్నది. గాంధీజీ ప్రభావానికిలోనైన ప్రపంచ ఉద్యమ నాయకులలో మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఒకరు. ఆయన గాంధీజీ గురించి మాట్లాడుతూ క్రీస్తు మాకు లక్ష్యాలను నిర్దేశిస్తే, వాటిని చేరడానికి మార్గాన్ని గాంధీజీ చూపించారన్నారు. లక్షలాది మంది ఆఫ్రికన్, అమెరికన్ నీగ్రోల హక్కుల కోసం పోరాడటానికి ఆయన గాంధీజీ అహింసా సూత్రాన్ని ఆయుధంగా ఎంచుకుని విజయం సాధించారు.దక్షిణాఫ్రికాలో నల్ల జాతి ప్రజలకు తెల్లవారి బానిసత్వం నుంచి విముక్తి కలిగించిన పోరాట యోధుడు నెల్సన్ మండేలా కూడా గాంధీజీ సిద్ధాంతాలనే తన పోరాటానికి ఆయుధంగా ఎంచుకున్నారు. తెల్లవారి దౌర్జన్యాలకు భయపడకుండా 20 సంవత్సరాలకు పైబడి జైలు జీవితాన్ని గడిపి, తన లక్ష్యాన్ని సాధించారు. ప్రపంచానికి అంతగా పరిచయంలేని సీజర్ చావెజ్ అనే అమెరికాకు చెందిన ప్రజాహక్కుల నాయకుడు గాంధీజీ మార్గంలోనే పోరాడి, అమెరికాలోని వ్యవసాయ కూలీలకు న్యాయం చేశారు. నిరసనలు తెలియజేయడానికి గాంధేయ మార్గాన్ని మించిన మహాస్త్రం మరొకటి లేదని ఆయన భావించారు. యాజమాన్యాల మెడలు వంచడానికి ఆయన ఒకసారి ఏకంగా 25 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, జాతినంతటినీ ఏకం చేశాడు. ఆయన గొప్ప నాయకుడుగా ఎదగడానికి గాంధీజీ అహింసా విధానమే ఆయనకు తోడ్పడింది. అయితే, ఈయన గురించి మన దేశంలో చాలా మందికి తెలియదు. ఈయనే కాదు, అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన బరాక్ ఒబామా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన యూ థాంట్, ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్ట్ లూయిస్ ఫిషర్ వంటి వారంతా గాంధీజీ అభిమానులే. గాంధీజీ మార్గంలో ప్రయాణించి, వారు గొప్ప గుర్తింపు పొందారు.ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే మన దేశంలోని గాంధీజీ విగ్రహాలకు ఇంచుమించు సమానంగా అమెరికాలో కూడా ఉన్నాయన్న విషయం చాలా మందికి తెలియదు. ఈనాడు గాంధీజీ సిద్ధాంతాలపై విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్న దేశాలలో అమెరికా ఒకటి. అక్కడ బాగా చదువుకున్నవారంతా గాంధీజీని అభిమానిస్తున్నారు. దీన్ని బట్టి గాంధీజీ ప్రభావం మన దేశంలో కంటే కూడా విదేశాల్లోనే ఎక్కువగా వుందని మనం గ్రహించవచ్చు. విదేశాల్లో గాంధీజీ తాత్వికత సిద్ధాంతాలపై చాలా గొప్ప పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వారిలో ముఖ్యులు జర్మనీకి చెందిన క్రిస్టియన్ బార్ టాల్ఫ్. ఈయన ఎన్నో దేశాలలో విస్తృతంగా పర్యటించి, గాంధీజీ సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నారు. ఆ విధంగా విదేశీయులు సైతం గౌరవించే మరొక మహనీయుడు ప్రపంచంలో మరొకరు లేరు! దీన్ని బట్టి గాంధీజీని ఒక కులానికి, ఒక మతానికి, ఒక ప్రాంతానికి లేదా ఒక దేశానికి చెందిన వ్యక్తిగా భావించలేం. ఆయన యావత్ ప్రపంచ మానవాళికి మార్గనిర్దేశకులు. గాంధీజీ సిద్ధాంతాల ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమ పంథాలోనే పెను మార్పులు సంభవించాయి. సాయుధ పోరాటాల కంటే అహింసాయుత పోరాటాల వల్ల విజయాలను సునాయాసంగా సాధించవచ్చని ప్రపంచవ్యాప్తంగా ఉద్యమ నాయకులంతా గ్రహించారు.గత శతాబ్ది కాలంలో జరిగిన పోరాటాల్లో సాయుధమైనవి 27 శాతం విజయాన్ని సాధిస్తే, అహింసా మార్గంలో జరిగిన పోరాటాల్లో 51 శాతం విజయం సాధించాయి. ఆ విధంగా గాంధీజీ సిద్ధాంతాలకు క్రమక్రమంగా ఆదరణ పెరుగుతూనే వస్తున్నది. గాంధీజీ కేవలం స్వాతంత్ర్యోద్యమ నాయకుడు మాత్రమే కాదు, గొప్ప రచయిత కూడా. ఆయన ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ భాషలలో ఎన్నో రచనలు చేశారు. ఆయన జీవిత కాలంలో రాసిన పుస్తకాలు, పత్రికా వ్యాసాలు, కరపత్రాలు, ఉత్తరాలు అన్నీ కలిపి వంద సంపుటాలు అంటే సుమారు 50 వేల పేజీలు 'ది కంప్లీట్ వర్క్స్ ఆఫ్ గాంధీ' పేరుతో మనకు అందుబాటులో ఉన్నాయి. ఆయన స్వాతంత్రోద్యమంలో తలమునకలవుతూనే ఇన్ని రచనలు చేశారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఆయన ఎంత విస్తృతంగా, ఎంత వేగంగా రచనలు చేసేవారో ఆ తరువాతి కాలంలో మొత్తం ప్రపంచం ఆయన గురించి అంత తీవ్రంగానూ, అంత లోతుగానూ ఆలోచన చేస్తున్నది. చర్చిస్తున్నది. ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అన్ని భాషల్లో కలిపి ఎక్కువ రచనలు బైబిల్‌కు సంబంధించి ఉండగా, రెండవ స్థానాన్ని గాంధీజీ సాహిత్యం ఆక్రమిస్తున్నది. దీన్ని బట్టి గాంధీజీ రచనలు ఎంతటి విశిష్టమైనవో మనం గ్రహించవచ్చు.గాంధీజీ జర్నలిస్టుగా కూడా మంచి పేరు పొందారు. గాంధీజీ 19 ఏండ్ల వయసులో ఇంగ్లాండ్‌కు వెళ్ళారు. అక్కడ పత్రికలు చదవడం ద్వారా ఆయనకు కొత్త ప్రపంచం పరిచయమైంది. 21 ఏండ్ల వయసులో గాంధీజీ శాఖాహారం విశిష్టతపై తన తొలి వ్యాసాన్ని ప్రచురించారు. భారతదేశం నుంచి ఇంగ్లాండ్ వెళ్లే విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని లండన్ గైడ్ అనే పుస్తకాన్ని ప్రచురించారు. 30 ఏండ్ల వయసులో దక్షిణాఫ్రికాలో 'ఇండియన్ ఒపీనియన్' అనే పత్రికను స్థాపించి, దానికి సంబంధించిన అన్ని పనులను తానే స్వయంగా నిర్వహించేవారు. 1920లో 'యంగ్ ఇండియా', 'నవజీవన్' పత్రికలను ఆయన నడిపారు. 1933లో తన 64 ఏండ్ల వయసులో 'హరిజన్' పత్రికను స్థాపించారు. ఇది ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, తెలుగు, తమిళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలి, ఒడియా భాషల్లో మంచి ప్రాచుర్యం పొంది విజయవంతంగా నడిచింది. ఆయన రోజుకు సాధారణ రాతలో 50 పేజీల వరకు రాసేవారు. ఆయన జీవిత కాలంలో ఒక లక్ష ఉత్తరాలను రాశారట. గాంధీజీ ఒక గొప్ప రచయితగా ప్రపంచంలో గుర్తింపు పొందారు. ఆయన రచనల్లో తొణికిసలాడే మానవతా వాదమే అందుకు కారణం. భారత్‌లోని వివిధ భాషల ప్రసిద్ధ కవులు, రచయితలందరూ ఆయన ప్రభావానికి లోనైన వారే. ఇందుకు రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహాకవులు, రచయితలు కూడా మినహాయింపు కాదు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో ఒక వైపు ఉద్ధృతంగా పనిచేస్తూనే, మరొక వంక గాంధీజీ సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు చేయడంతో పాటు, దేశ ప్రజలలో సామాజిక పరివర్తన తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు.పారిశుద్ధ్యం గురించి అవగాహన పెంచడం, దేశీయ వ్యవసాయ పరిజ్ఞాన వ్యాప్తి, విజ్ఞాన పరిశోధనలను గ్రామగ్రామానికీ తీసుకెళ్ళడం, మద్యపానం దురలవాటును నిర్మూలించడం, గ్రామ పునర్నిర్మాణం, విదేశీ వస్తు బహిష్కరణతో పాటు, స్వయం సమృద్ధిని సాధించడానికి రాట్నం తిప్పి, నూలు తీసి బట్టలు నేయడంతో పాటు, అనేకానేక కుటీర పరిశ్రమలను నెలకొల్పడం, జాతీయ విద్యావిధానాన్ని రూపొందించి, జాతీయ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పడం వంటి ఎన్నో బృహత్తర కార్యక్రమాలను చేపట్టి, విజయవంతంగా నిర్వహించారు. ఆయన ఉద్యమ ధాటికి ఇంగ్లాండ్‌లో వస్త్ర పరిశ్రమకు పేరుపడ్డ మాంచెస్టర్‌లో బట్టల మిల్లులు మూతపడ్డాయంటే గాంధీజీ ఉద్యమ ప్రభావం ఆనాడు ఎంతగా ఉండిందో మనం గ్రహించవచ్చు. గాంధీజీ ప్రభావంతో నిద్రాణంగా ఉన్న పల్లెలు ఆనాడు చైతన్యాన్ని పొంది, విదేశాల మీద ఆధారపడకుండా స్వయంసమృద్ధిని సాధించాయి. గాంధీజీ ఎంతో నేర్పుగా ఈ స్ఫూర్తిని స్వాతంత్ర్యోద్యమానికి ఇంధనంగా వాడుకుని ఉద్యమాన్ని అహింసాయుత మార్గంలో మరింత ముందుకు తీసుకెళ్ళారు. గాంధీజీ జీవితాంతం ఖద్దరు వస్త్రాలను ధరించడం మాత్రమే కాక, మిల్లు వస్త్రాల వాడకాన్ని పూర్తిగా పరిత్యజించారు. మన ప్రియతమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ గాంధీజీ సిద్ధాంతాలను తూ.చ. తప్పకుండా అమలుచేస్తున్న మహా నాయకుడు. దేశానికి గాంధీజీ జాతిపిత అయితే, తెలంగాణ జాతిపిత కేసీఆర్. కులమతాలకు అతీతంగా అందరి శ్రేయస్సును కోరుకునే మానవతావాది కేసీఆర్. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు రూపొందించినా, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రారంభించినా ఇవన్నీ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే. దళితబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కంటి వెలుగు, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ లాంటి అనేక పథకాలను బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఖర్చెంతైనా వెనుకాడక కేసీఆర్ అమలు చేస్తున్నారు. తెలంగాణను మాత్రమే కాక, యావద్దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి కంకణం కట్టుకున్నారు కేసీఆర్. గాంధీజీ అడుగుజాడల్లో ముందుకు పోతున్న కేసీఆర్‌కు మనమంతా అండగా నిలిచి, దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## బంజరు సంబంధాలు

బంజరు సంబంధాలు

మొదలంటా కూలిన చెట్టులా

జీవితం పక్కకు ఒరిగిపోతున్నపుడు

భరోసాగా నిలబడే భుజమొకటి కానరాదు

లోపల సుడులుగా తిరుగాడు దుఃఖం

నిట్టనిలువునా కుదిపి వేస్తున్నపుడు

హత్తుకొని ఓదార్పునిచ్చే హృదయం లేదు

మనసులో పోగుబడిన మాటల భారాన్ని

బయట పడవేసి కాస్త తేలిక పడాలంటే

కరుణతో ఎదుట కూర్చునే కళ్ళు లేవు

మనుషులందరూ మొబైల్ టచ్ దూరంలోనే

నా అన్న వాళ్లందరూ వీడియోకాలంత సమీపంలోనే

వినిపించే మాటల వెనుక కనిపించని పరుగులు

కనిపించే రూపాలలో వినిపించని తడిసవ్వడులు

సముద్రమంత సంబంధాల నడుమ వున్నా

ఒంటరి నావ దుఃఖ గీతానికి

శ్రోతలుండరు

ఎవరిని ఎవరూ నిందించలేరు

వాళ్ళని వాళ్లు నిందించుకోవలసిందే - ఎవరైనా

బంజరు నేలలుగా మారిన

సంబంధాల మీద కూడా

కొన్ని వానలు పడితే ఎంత బాగుండు

కాసింత పచ్చదనం కనిపిస్తే ఎంత బాగుండు

కొంచెం పూల పరిమళం వ్యాపిస్తే ఎంత



బాగుండు

కోడూరి విజయకుమార్

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం

## ముఖ్యఅతిథిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరు



బోనకల్, అక్టోబర్ 2ఈరోజు ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 3 వ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2,500 మంజూరు, 500రూ లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి 15,000రూ'' వ్యవసాయ కూలీలకు 12,000రూ'' వరి పంటకు 500రూ బోనస్ ,గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం%డ% 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం మంజూరు, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, నెలవారి పింఛన్ 4000 రూపాయలు, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసే పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని బూత్ ఇంచార్జ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు,జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,గ్రామ సర్పంచి యంగళ దయామణి, రావల్లి సర్పంచ్ మందాడపు తిరుమలరావు ,జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేశ్, ప్రధాన కార్యదర్శి యామాల రవి కుమార్,మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, తదితరుల పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తాం



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: దళితుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. సోమవారం కేవిపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిరిడి గ్రామంలో జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ దళిత జాతి సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని, కెసిఆర్ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో దళితుల కోసం అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని, దళితుల కోసం ఇచ్చిన ప్రతి హామీ పేపర్ ప్రకటనకే పరిమితమైందని విమర్శించారు. దళితుల ఓట్లను రాజకీయ ఎదుగుదలకు వాడుకుని దళితులను వంచించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల సమస్యలు పట్టని ప్రభుత్వ పాలకులకు అభివృద్ధి హామీ ఇచ్చేవరకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. దళితులందరికీ దళిత బంధు ఇచ్చి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. 8 రోజులపాటు జరిగే ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, లింగయ్య, పెంటు, శ్రీకాంత్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు సబ్ కోట ప్రకటించాలని సత్యాగ్రహ దీక్ష



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ఈరోజు ప్రతినిధి: బీసీ మహిళలకు సబ్ కోట ప్రకటించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షను పట్టణంలోని ఎ సి సి లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీలు ఉంటే అందులో 30 శాతం బీసీ మహిళలే కేంద్రంలోని బిజెపి మహిళలకు 33 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించమని గొప్పగా చెప్పుకుంటున్న బీసీ మహిళల జన గణన చేపట్టక ముందే హడావిడిగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి చట్ట సభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే బీసీ ఎస్ సి ఎస్ టి మహిళల వాటా ప్రకటించి బిల్లు పాస్ చేయాలి అంతేతప్ప రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వివిధ విధానాలు చేయకా ముందే కేవలం మూడోసారి అధికారంలోకి రావడానికి మహిళల లోకాన్ని మభ్య పెట్టడంలో భాగం మాత్రమే బిల్లు పెట్టండి సరికాదు అని అన్నారు. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ బిల్లులో మార్పులు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక గా డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళనలు చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ బీసీ సంఘం సీనియర్ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య బోడెంకి మహేష్ రాస మల్ల కుమార్ శ్రీపతి రాములు ఆరేందల రాజేశం జంబోజు శ్రీనివాస్ అంకం సతీష్ గన్నవరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02,ఈరోజు ప్రతినిధి: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె సోమవారం ఎం ఈ ఓ కార్యాలయం ముందు నిర్వహిం చారు. సమ్మె లో భాగంగా గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సి ఐ టి యు జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీల పెంచాలని కొత్త మెనూ కి బడ్జెట్ పెంచి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం, ప్రతి కార్మికురాలికి హెల్త్ కార్డులు పిఎఫ్, ఈ.ఎస్.ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్,మండలాల మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ సేవలు మరువలేనివి..

### డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



తల్లాడ(కామేపల్లి), అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: దాదాపు 200 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించి, మన దేశ సంపదను కొల్లగొట్టిన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసా యుత మార్గంలో వెళ్లగొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి న మహానుభావుడు మహాత్మా గాంధీజీ అని, ఎన్నో దేశాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిపోయారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. ఈరోజు పండితాపురంలోమహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంతవరకు భారతదేశానికి మహాత్మా గాంధీ జాతిపితగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మొగిలి ముత్తిలింగం, బానోత్ వీర నాగులు , బాధావత్ నాగరాజు, భూక్య బీరన్న పాల్గొన్నారు.

## మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రహమాన్




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: దేశంలో మీడియా వ్యవస్థకి రక్షణ లేకుండా పోతుందని, కేంద్ర ప్రభుత్వం దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని (టియుడబ్ల్యూజే - ఐజేయూ) సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఐజేయు పిలుపుమేరకు టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ రోజురోజుకు జర్నలిస్టులపై ఆంక్షలు దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోతుందని మండిపడ్డారు. దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు యధావిధిగా పునరుద్దించాలని డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు వేణుగోపాల్, జిల్లా కోశాధికారి అడప సతీష్,అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సహాయ కార్యదర్శి దేవనూరి రమేష్ , టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బిక్కాజి, జిల్లా నాయకులు, జర్నలిస్టులు సురేష్ చారి, శ్రీధర్,, రాధాకృష్ణ చారి, మిలిన్ కుమార్,సోజర్, రాందాస్, రఫీక్, కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెంఅక్టోబర్2 ఈరోజు ప్రతినిధి: నేడుమహాత్ముని యొక్క154వజయంతిసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోగాంధీచిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లుతెలిపారు అనంతరం మండల కేంద్రమైన అంబేద్కర్ సెంటర్ నందు తెలుగుదేశం జాతీయ పార్టీఅధ్యక్షులుమాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నారా లోకేష్ నేడు చేపట్టిన సత్యమేవ జయతి దీక్షకు సంఘీభావంగా ఇరు రాష్ట్రాల టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు పిలుపుమేరకుఎర్రుపాలెంతెలుగుదేశం మండల అధ్యక్షులు దోమందులో సామ్యూల్ ఆధ్వర్యంలో సత్యమేవ జయతి నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆధారాలు లేని అక్రమ అరెస్టులను ఎవరు సహించరని అవినీతి అక్రమనిందారోపణలు మోపిపైశాచికఆనందంపొందుతున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలోకార్యదర్శిగురజాలసత్యనారాయణ ఉపాధ్యక్షులు దేవరకొండ మోహన్ రావు జిల్లా కమిటీ సభ్యులు గూడూరువెంకటేశ్వర్ రెడ్డి అయ్యవారిగూడెం సర్పంచ్ గోసు రామారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వరికూటిరవివెంకటాపురంగ్రామఅధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఎస్కే లాల్ రైతు విభాగం అధ్యక్షులు శీ లం నాగిరెడ్డి నన్నపనేని రామారావుగోపవరం గ్రామ అధ్యక్షులు జవాది భాస్కరరావు సీనియర్ మహిళ నాయకురాలువాసిరెడ్డి శివకుమారి మాజీ ఎంపీటీసీ దోమందుల ఎలిజిబెత్ రాణి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చూపిన మార్గం ఆచరణీయం

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2ఈరోజు ప్రతినిధి: భారత స్వాతంత్ర ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గం ఆచరణీయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, కాగజ్ నగర్ ఆర్ డి ఓ రాజేశ్వర్ తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం స్వాతంత్ర ఉద్యమంలో అహింస, సత్యం ఆయుధాలతో పోరాడి దేశానికి స్వాతంత్రం రావడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. స్వచ్ఛతపై తాను స్వయంగా ఆచరించి ప్రపంచానికి చాటారని, గాంధీ ఆచరించిన మార్గాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



మధిర రూరల్ అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని.ఘనంగా. నిర్వహించడం జరిగినది. మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లిలిమిర్యాల వెంకటరమణ గుప్తాలి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా నివాళులర్పించడం అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ సత్యం, అహింస, మార్గాన్ని ఎంచుకొని తెల్ల దొరల నుండి బ్రిటిష్ పాలన నుండి మన భారతదేశాన్ని విముక్తి గావించి, మన దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన మహాత్ముడు.క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపి భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహానేత గాంధీ అహింసా వాదిగా పేరుగాంచి ప్రపంచ దేశాల ఐక్యరాజ్యసమితిలో ఎంతో పేరుగాంచిన మహా నాయకుడు లిమహాత్మా గాంధీలి. ఇప్పటివరకు ప్రపంచ దేశాల ఐక్యరాజ్యసమితిలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమమును అధికారికంగా నడుపుతున్న ఆ ఘనత మహాత్మా గాంధీ దక్కింది అనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, దుంప వెంకటేశ్వర రెడ్డి, బాణావత్ వెంకటరమణ నాయక్, నిడమనూరు వంశీకృష్ణ, సంపసాల రామకృష్ణ, బొల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్, , ఎర్రగుంట రమేష్, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి;. మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ కార్యాలయం నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీమతి ఎం. అనురాధ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించుకుని ఆ మహాత్ముని స్ఫూర్తితో అడుగుజాడల్లో అందరం నడవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ జే ఏ ఓ రాజేశ్వరి, సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ లావణ్య, శ్రీధర్, కృష్ణకుమారి, రవి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నందు ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ రెండు ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ కార్యాలయం నందు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించడం జరిగినది. అనంతరం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి విగ్రహం వద్ద మానవహారం నిర్వహించడం జరిగినది అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో మనం అందరం ఆయన స్ఫూర్తితో నడవాలని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యం కాపాడుకుంటూ మహాత్మా గాంధీ జయంతి ముందు మున్సిపాలిటీ తరఫున ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం శుభదినంగా తెలుపుతూ మహాత్మాని గాంధీ స్ఫూర్తి ముందుకు వెళ్దామని. ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వార్డు కౌన్సిలర్లు కట్ట గాంధీ , వంకాయలపాటి నాగేశ్వరావు , కర్నాటి భారతి , ఎర్రగుంట లక్ష్మి, కపిలవాయి జగన్మోహన్ రావు ఎర్రగుంట రమేష్ , కర్నాటి సర్వయ్య , మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పిలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరి నరసింహ జ్ఞాపకార్థకంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన చెరుకూరి రాజు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ఈరోజు ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో ని పోల్కంపల్లి గ్రామంలో తన తండ్రి గా రైన చెరుకూరి నరసింహ జ్ఞాపకార్థకంగా పోల్కంపల్లి గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది. ప్రతి పేదవాడికి సేవలందించాలని మెరుగైన వైద్య సేవ లు ద్వారా గుండెకు సంబంధించిన ఇతరత్ రా రోగులకు మందుల పంపిణీ చేయడం జరిగింది. చెరుకూరి రాజు ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అండాలు గిరి, ఎంపీటీసీ మంగ రవీందర్, దేరంగుల నరసింహ, రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 200 మందికి గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి బాడీ చెకప్ చేసి మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, గ్రామ పెద్దలు, భరత్, అనిల్, చిరు, లింగం, రాజు టీమ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కరుణమ్మకు నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



వైరా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: మండల పరిధి కష్టాల గ్రామంలో ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు మాతృమూర్తి కరుణమ్మ 74 నిన్న అనారోగ్యంతో మృతి చెందినారు.ఆమె మరణ వార్త తెలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,రైతు సంఘం నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,కష్టాల గ్రామం చేరుకొని ఆమె పార్దేవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తల్లాడలో నిరాహార దీక్షలు..




తల్లాడ, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను కూచిపూడి వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన చంద్రబాబును అరెస్టు చేయటం అప్రజాస్వామికమన్నారు. ఆంధ్రప్రదేశ్లో నియంత పాలన కొనసాగుతున్నదని, త్వరలోనే ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలకు తల్లాడ మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్ దీక్షల్లో కూర్చొని వారికి పూలమాలవేసి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, నున్నా రామారావు, కొమ్మినేని వెంకటయ్య, రాము, బిరెడ్డి మల్లా రెడ్డి, చల్లా నాగులు, బొడ్డు రామ్ లక్ష్మణ్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోసూరు నరసింహారావును పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి..



తల్లాడ, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన కోసూరు నరసింహారావును ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను పొంగులేటి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థికసాయం అందించారు. అధైర్యపడోద్దని, అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్, తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, బానోతూ నరసింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార భారీ బహిరంగ సభ




మేడిపల్లి, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: హైదరాబాద్ ఉప్పల్ భగాయత్లోని గంగపుత్ర ఆత్మగౌరవ స్థలంలో జరిగిన గంగపుత్రుల ఒకే జాతి ఒకే సంఘం లక్ష్యంగా నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ ధ్యేయంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల గంగపుత్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, తవిడ బోయిన గిరిబాబు గంగ పుత్ర, పూస బాలకిషన్, కొప్పు పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గంగపుత్ర సంఘాల ఎన్నో పేర్లతో రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘాలుగా,తోక సంఘాలుగా ఏర్పాటు చేసుకొని కులాన్ని విచ్ఛిన్నం చేసి,సంఘాల పేరుతో విభజన చేసుకుని గంగపుత్రులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న పార్టీలను ఎదిరించకుండా నాయకులకు తొత్తులుగా మారి జాతి నాశనానికి కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువలన ఇటువంటి సంఘాలను పాతరేసి గ్రామ స్థాయిలో ఎన్నికలు పెట్టడం ద్వారా రాష్ట్ర,జిల్లా మండలాలకు అధ్యక్షులను ఎన్నుకుంటామని తద్వారా ఒకే సంఘం నిర్మాణం బలమైన గంగపుత్ర సంఘం చేసుకుంటామని తెలియజేశారు.ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ కామారెడ్డి,సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట కరీంనగర్ నల్లగొండ జిల్లాల నుండి గంగపుత్ర నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, సలహాదారులు ఉట్నూర్ బాలయ్య గంగపుత్ర, పల్లికొండ నర్సయ్య గంగపుత్ర,వైస్ ప్రెసిడెంట్ లు పూస శ్రీనివాస్ గంగపుత్ర, మానుకొల సురేష్ గంగపుత్ర కోశాధికారి చింతకింది రవి గంగపుత్ర, గంగపుత్ర కాంగ్రెస్ నాయకులు, గంగ తెప్పోత్సవ కమిటీ చైర్మన్ మల్కు మహేందర్ గంగపుత్ర,ఎన్ఎఫ్డిబీ పంపరి జనార్ధన్ గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర,గోలివాడ ప్రసన్నకుమార్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## అడవులు వన్యప్రాణులు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అటవీ క్షేత్రాధికారి అప్పలకొండ



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: అడవులు, వన్యప్రాణుల,సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ అటవీ క్షేత్రాధికారి అప్పలకొండ అన్నారు.జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుండి విద్యార్థులతో కలిసి తీసిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాలు ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతాయని ప్రతి రోజు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడవుల సంరక్షణతో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. కేవలం అటవీ అధికారుల తో మాత్రమే సంరక్షణ సాధ్యం కాదని దీనిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతం సంరక్షించడంతో పాటు వన్య ప్రాణులను కూడా రక్షించాలని తెలిపారు. దీనికోసం ప్రజల సహాయ సహకారాలు అవసరమని,వన్యప్రాణుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని ప్రజలకు వాటిపై అవగాహన కల్పించి శిక్షల విధానాన్ని తెలియజేయాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి జిల్లా కార్యాలయానికి చేరుకుంది. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న వరుణ్ అనే విద్యార్థి అటవీ సంరక్షణపై చేసిన ప్రసంగానికి విద్యార్థిని సన్మానిస్తూ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీణ్ కుమార్, రేంజ్ పరిధిలోని సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి

### జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు




అసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని జెడ్పిటిసి అరిగేల నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఎంపీపీ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఆసిఫాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని, జిల్లా ఆవిర్భావం తర్వాత స్థానికేతరులైన రాజస్థాని, గుజరాత్, మహారాష్ట్రకు చెందిన వారు ఎక్కువగా వ్యాపారాలు చేస్తున్నారని, స్థానికులకు ఇది కొంత ఇబ్బందికరంగా మారినప్పటికీ అభివృద్ధికి అడ్డం పడుతుందన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని, ప్రస్తుతం 25 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, జ్వరాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో పలు రహదారుల పనులు మూతి కావడానికి గ్రామస్తుల సహకారాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ అహ్మద్ ఉమర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా దళితబంధు సంబరాలు..

### ఎమ్మెల్యే సండ్రాకు అపూర్వ స్వాగతం..



తల్లాడ, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: సత్తుపల్లి నియోజకవర్గం దళిత బంధు ఇస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో తల్లాడ మండలంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, బిల్లుపాడు, రంగం బంజార తదితర గ్రామాల్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. అన్నారుగూడెంలో సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ప్రజలనుండి ఆయనకి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, గ్రామ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి..

### నంబూరి మధు, డాక్టర్ కాపామురళీకృష్ణ..



వైరా, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: భారతదేశం స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుడు మహాత్మా గాంధీ, మనందరం ఎంతో ప్రేమగా పిలుచుకునే బాబూజీ యొక్క 154వ జయంతి కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందదాయకమని లయన్స్ క్లబ్ వి డి జి నంబూరు మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. స్థానిక గాంధీ చౌక్ నందు కల గాంధీ గారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను దేశం కోసం ఆయన అవలంబించిన శాంతి, ప్రేమ లను వారు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు,, మాదినేని సునీత, ఏపూరి రాజారావు, గద్వాల్ రవీందర్,. సుభాని గొల్లమందల బాబు, శ్రీకాంత్ పాల్గొనినారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పూర్వ గవర్నర్ల కు సత్కారం




మంచిర్యాల :ఈరోజు ప్రతినిధి: సేవకు మారుపేరుగా నిలుస్తున్న వాసవి క్లబ్స్ కు జిల్లా గవర్నర్లు గా ఇది వరకు పనిచేసి పలు రకాల సేవలను అందించినందుకు గాను సోమవారం పూర్వ గవర్నర్లను ఘనంగా సత్కరించారు.అంతర్జాతీయ వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం ను పురస్కరించుకుని వి 107 ఎ జిల్లాలో ఇది వరకు గవర్నర్లు గా విధులు నిర్వహించిన కటుకం హరీష్ బాబు, సిరిపురం రాజేశ్, ముక్తా శ్రీనివాస్ తో పాటు ప్రస్తుత జిల్లా గవర్నర్ కొండా చంద్రశేఖర్ లను మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్, వాసవి విజయం టీచర్ క్లబ్ సభ్యులు వేర్వేరుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ గవర్నర్లు మాట్లాడుతూ, వాసవి క్లబ్ స్థాయి నుండి అంతర్జాతీయ క్లబ్ స్థాయిలో విశిష్ట సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వాసవి క్లబ్ లు తమ క్లబ్ స్థాయిలో సంవత్సరం పాటు రక రకాల సేవా కార్యక్రమాలను నిరుపేద ప్రజలకు అందజేస్తూ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నలుమాసు ప్రవీణ్, కార్యదర్శి యెర్రం వెంకటేష్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయి వర్ధన్, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు

### బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు రమేష్ హాజరై నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతిని ఐక్యరాజ్యసమితి ప్రకటన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని కొరియాడారు. నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, మల్లేష్, తరుణ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: ఆసిఫాబాద్జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మూడవ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ హాజరై సభను ప్రారంభించి ఆసిఫాబాద్ డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని 23 మందితో ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా గేడం టీకానంద్,జిల్లా ఉపాధ్యక్షుడిగా చాపిడి పురుషోత్తం, వడ్లూరి శ్రీకాంత్, శ్రావణి, జిల్లా కోశాధికారిగా దుర్గం రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శిగా గోడిశెల కార్తీక్, సహాయ కార్యదర్శులు సతీష్, రాజేశ్వర్, నిఖిల్, పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శివ, కృష్ణ కుమార్, శ్యామ్, సవిత, లక్ష్మి, సాయిరాం, వంశీ, పవన్, కార్తీక్, వినోద్, శ్యామ్ రావు, బుద్ధాజి, లను డివైఎఫ్ఐ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్ చౌరస్తాలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై జీవితాంతం పోరాడిన వ్యక్తి మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. అహింస, నిజాయితీ, స్వచ్ఛమైన పద్ధతుల ద్వారా నవ సమాజాన్ని నిర్మించడమే ఆయన లక్ష్యం, ముఖ్యంగా నేటి యువత గాంధీ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ చారి,టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవిన్, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మహమ్మద్ రజాక్, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, మల్లేష్ కురుమ, అమీర్, కార్తీక్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, సన్నీ గౌడ్, పవన్, గాంధీనగర్ ఆటో స్టాండ్ సభ్యులు, జనప్రియ నివాసం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనమైన నివాళి



మధిర అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు స్థానిక మున్సిపాలిటీ లోని భరత్ స్కూల్ నందు నిర్వహించారు.ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా అధ్యక్షులు శ్రీ రామ్ చందర్ మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలవేసి ప్రారంభించారు సందర్భంగా. ఆయన మాట్లాడుతూజాతి కి మహాత్మా గాంధీ సేవలను స్ఫూర్తి అడుగుజాడల్లో మనమందరం నడవాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ట్రేజరర్ శ్రీ భాస్కర్ ,భరత్ విద్యాసంస్థలు అధినేత శ్రీ శీలం వెంకటరెడ్డి,శ్రీ నిధి స్కూల్ కరస్పాండంట్ శ్రీ బి అంజన్ బాబు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బి సూర్య నారాయణ,కరస్పాండెట్లు జల్లా కృష్ణారావు సత్యనారాయణ,వెంకటనారాయణ పాల్గొన్నారు

## లింగాల కరుణమ్మ మృతికి జిల్లా కలెక్టర్ గౌతం సంతాపం



మధిర అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలో వైరా మండలం కస్తాలగ్రామం లోజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాతృమూర్తి లింగాల కరుణమ్మ అకాల మృతికి జిల్లా కలెక్టర్ గౌతం సంతాపాన్ని ప్రకటించారు. సోమవారం కరుణమ్మ పార్థవదేహానికి కోస్టలలో ఆయన నివాళులర్పించారు.

## పీర్జాదిగూడలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాలను మేయరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నమ్య నాయక్, కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, సుభాష్ నాయక్, యుగంధర్ రెడ్డి, పోచయ్య, అనంత రెడ్డి, శాలిని, బచ్చ రాజు, కోఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, జావిద్ ఖాన్, నాయకులు బండారు రవీందర్, కృష్ణ గౌడ్, రఘు వర్ధన్ రెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలోమహాత్మా గాంధీ మాజీ ప్రధాని, లాల్ బహూదూర్ శాస్త్రి, జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ రెండు ఈరోజు ప్రతినిధి: మున్సిపాటీ పరిధిలో మహాత్మా గాంధీ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకులు సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు అహింస మార్గంలో దేశ స్వతంత్రం కోసం బాటలు వేసి ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాలతో దేశ స్వతంత్రం కోసం పోరాడిన వ్యక్తి మహాత్మా గాంధీ భారత్ దేశ రెండో ప్రధాని గా జై జవాన్, జై కిసాన్, అంటు, దేశం కోసం పోరాటం చేసే సైనికులు, దేశానికి ఆహార ధాన్యలను అందిస్తున్న రైతులకు ఈ దేశం మొత్తం అండగా నిలవాలని, ప్రధాని గా మంచి పరిపాలన అందించిన గొప్ప నేత, శాస్త్రి జి ఇంతటి గొప్ప వ్యక్తులు జయంతి వేడుకలు నిర్వహించారు పార్టీ కార్యాలయం కార్యకర్తలు మధ్య నిర్వహించడం అదే కాకుండా వారి స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ ముందుకెళ్తామని వారు తెపారుఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నూతక్కి నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్ , మర్శకట్ల స్వర్ణకర్ , కుంచం కృష్ణారావు , గరికపాటి పురుషోత్తం, అసెంబ్లీ సంఘటన కార్యదర్శి, రవిచంద్ జి పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 154వ గాంధీ జయంతి వేడుకలు



మధిర రూరల్ అక్టోబర్ 2ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మహాత్మాని గాంధీ 154 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించి, అమరవీరులకు జోహార్లు తెలిపి అనంతరం శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి ,నారా లోకేష్ నేడు చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా ఇరు రాష్ట్రాల టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు మున్సిపాలిటీ లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందర సత్యమేవ జయతే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మహాత్మ గాంధీ వారి అడుగుజాడల్లో వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్తూ రానున్న రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయంతోనే బయటకు వస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, మార్నీడు పుల్లారావు, మేడేపల్లి రాణి, యం.స్వాతి, చెరుకూరు కృష్ణారావు, కోనేరు రాణి, సీనియర్ తెలుగుదేశం నాయకులు మేడా వెంకటేశ్వరరావు, చెన్నం స్వామి పాల్గొన్నారు

## లడ్డూమహా ప్రసాదం కైవసం చేసుకున్న చేతాళ్ళ సందీప్ జ్యోతి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 2ఈరోజు ప్రతినిధి: మంచాల మండలం జాపాల గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రులు నిత్య పూజల తోటి ఆ గణనాథుని ఏడుపేలతో పిలువబడ్డ ఆ గణనాథుడి లడ్డు కైవసం చేసుకుని హౌరా అనిపించుకున్న సందీప్ జ్యోతి వేలంపాటలో మహా ప్రసాదాన్ని కైవసం చేసుకోవాలి అన్న తపనతో లడ్డు వేలంపాట జోరుగా సాగుతున్న ముందుకెల్లి గణేష్ లడ్డూ వేలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేతాళ్ళ సంజీవ మనువారలు చేతాళ్ళ త్రిషిక 26.000/ రూ.దక్కిచుకున్నారు. యూత్ సభ్యులు వినాయక లడ్డును కైవసం చేసుకున్న వారికి శాలువాతో సత్కరించి మహా ప్రసాదాన్ని అందించారు . వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని. కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిమర్జన యాత్రలో పాల్గొన్న నాయకులు చేతాళ్ళ సతీష్, నోముల క్రిష్ణ, సింగారం పాండు చేతాళ్ళ సందీప్, చేతళ్ళ బబుల్, నోముల జంగయ్య సింగారం నర్సింహ నోముల సాయి, చేతాల మధుసూదన, నోముల చిన్న, యూత్ సభ్యులు పాల్గొన్నరు.

## జాతిపిత జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం అక్టోబర్ 2ఈరోజు ప్రతినిధి: సత్యాగ్రహమే ఆయుధంగా అహింసమార్గంలో పోరాడి కోట్లాదిభారతీయులకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను కాంగ్రెస్పార్టీఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు మండల పరిధిలోనిమీనవోలు గ్రామంలో సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి బండారు నరసరావుసమక్షంలోసోమవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మహనీయులు యొక్క త్యాగాలను దేశానికి చేసిన సేవలను భవిష్యత్తు తరాలకుతెలిసేవిధంగామహనీయుల జన్మదినవేడుకలు చేయటం ఆనందించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు మండల సీనియర్ నాయకులు అనుమోలుకృష్ణారావుదేవరకొండరాజీవ్గాంధీమండలమైనార్టీసెల్అధ్యక్షులు షేక్ జానీ పాషా మాజీ సర్పంచ్ యన్నం లక్ష్మి విజయ గ్రామస్తులుపాల్గొన్నారు

## గాంధీజీకి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 10 ఈరోజు ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద గల గాంధీజీ విగ్రహనీకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డబ్ల్యూ డిఈ చందన, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, మస్కా సుధాకర్,స్వీట్ హౌస్ రాజు, అన్య వెంకటేష్, మల్లేష్, కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ హింస మార్గాన్ని కాకుండా అహింస మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని, బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు తూము పురుషోత్తమరావు, ఎస్సీ సెల్ మండల సభ్యులు ఎస్ పోగు నాగేశ్వరరావు టిఎన్టియుసి మండల అధ్యక్షుడు మండిపూడి గోర్కే,రావినూతల గ్రామ శాఖ కార్యదర్శి వట్టి కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి: ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గల గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, వ్యాపారవేత్తలు గుర్రం పూర్ణచంద్రరావు, కటకం శ్రీనివాసరావు రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధ లు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు, అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడం కోసం బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే భారతీయులకు స్వేచ్ఛ వాయువులు అందించడంలో ప్రధానపాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని అన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శాంతి నిలయంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు రంగా నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాస్, రాయపూడి శ్రీను,మిరియాల రవి,చెడే జనార్ధన్, వెచ్చా శ్రీను, చన్నా భాను,కలవల బాబు, పోపూరి శేష తదితరులు పాల్గొన్నారు.

## బట్టి క్యాంపు కార్యాలయంలోజాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ఈరోజు ప్రతినిధి:, మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బట్టి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి, ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులుప్రపంచానికి అహింస,సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం,అనుసరణీయం వారు తెలిపారుఈ కార్యక్రమం లిసురం శెట్టి కిషోర్లి లికోనధని కుమార్లి లిదారా బాలరాజులి లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి లిషేక్ ఫయాజ్లి లిషేక్ జహంగీర్లి కాంగ్రెస్ నాయకులు లిపారుపల్లి విజయకుమార్, టివి రెడ్డి, రంగా అప్పారావు, బోల్లెద్దు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రిలీజ్ కి రెడీ అయిన "అదుర్స్"




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వి.వి. వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ అదుర్స్ రీ రిలీజ్ కి రెడీ అయిపోయింది. జూనియర్ ఎన్టీఆర్ సినీ కెరీర్ లో 23 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. నవంబర్ 18, 2023 న అదుర్స్ సినిమా వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రీ రిలీజ్ కానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై వల్లభనేని వంశీ, కొడాలి నాని నిర్మించిన ఈ చిత్రం లో నయనతార, షీలా లు లేడీ లీడ్ రోల్స్ లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. 13 ఏళ్ల తర్వాత రీ రిలీజ్ కానున్న ఈ సినిమా ఆడియన్స్ నుండి ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

# ఇంట్రెస్టింగ్ గా "మార్టిన్ లూథర్ కింగ్" టీజర్!




టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు లేటెస్ట్ మూవీ, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించిన మార్టిన్ లూథర్ కింగ్ అక్టోబర్ 27, 2023న థియేటర్ల లో రిలీజ్ కానుంది. ఈరోజు, సినిమా టీజర్ ను మేకర్స్ ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయడం జరిగింది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విలేజ్ ప్రెసిడెంట్ పాత్ర కోసం పోటీ పడుతున్న వెంకటేష్ మహా మరియు నరేష్ మధ్య జరిగే తీవ్రమైన పోటీ చుట్టూ కథ తిరుగుతుంది. సంపూర్నేష్ బాబు ఓటు రిజల్ట్ డిసైడ్ ఓటు అవుతుంది. మార్టిన్ లూథర్ కింగ్ ఎవరికి ఓటు వేస్తారు. ఇద్దరు అభ్యర్థులు అతని సపోర్ట్ ను ఎలా గెలుచుకుంటారు అనే దానిపై స్టోరీ ఉండనుంది. టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మహా, నరేష్, సంపూర్ణేష్ బాబులతో పాటు శరణ్య ప్రదీప్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. %చీూ% స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ మరియు వెంకటేష్ మహా యొక్క మహాయాన మోషన్ పిక్చర్స్ లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్మరణ్ సాయి ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు.

# పాన్ ఇండియా సినిమా అంటే సౌత్ ఒక్కటే దిక్కు!



బాలీవుడ్ హీరోలంతా సౌత్ ఇండస్ట్రీ వైపు ఎందుకు చూస్తున్నట్లు? అంటే ఇంతవరకూ సౌత్ లో మార్కెట్ కోసమే ఇలా చేస్తున్నారనే గట్టిగా వినిపించింది. తెలుగు.. తమిళ్.. కన్నడ తో పాటు మాలీవుడ్ లోనూ తమ సినిమాల్ని ప్రమోట్ చేసుకోవాలంటే? ఇక్కడి స్టార్ల మద్దతు అవసరం... ఇక్కడి వాళ్లతో స్నేహం అవసరం కాబట్టి ఇటుగా రౌండ్లు వేస్తున్నట్లు బాగా వినిపించిన మాట. కానీ అసలి సంగతి అది కాదని తెలుస్తోంది. కేవలం పాన్ ఇండియాలో! తమకి సక్సెస్ ఇవ్వ గల దర్శకులు ఇక్కడ మాత్రమే ఉన్నారు? అన్నది తాజా మాట. మరి బాలీవుడ్ లో అలాంటి దర్శకులు లేరా? అంటే లేరనే చెప్పాలి. ఒకప్పుడు హిందీ పరిశ్రమ పేరు అగ్రగామిగా వినిపించేది. కానీ హిందీ సినిమాలేవి సౌత్ లో కోట్ల వసూళ్లు సాధించిన చరిత్ర లేదు. ఇప్పటికీ ఆ ఘనత ఏ హిందీ సినిమాకి కూడా లేదు. అదే సౌత్ సినిమాలు నార్త్ లో బాక్సాఫీస్ ని షేక్ చేసిన సందర్భాలు ఈ మధ్య కాలంలో ఎన్నో కనిపిస్తున్నాయి. పాయల్ ఘోష్ అక్కడి ఆడియన్స్ దక్షిణాది సినిమాలకే ఏ స్థాయిలో పెద్ద పీట వేస్తున్నారో అద్దం పట్టినట్లే కదా. ఆ కోణంలో చూసినా ఉత్తరాది దర్శకుల కన్నా! దక్షిణాది దర్శకులదే అగ్ర స్థానం కనిపిస్తుంది. పాన్ ఇండియాలో సినిమా తీసి దాన్ని హిట్ చేయగల సత్తా కేవలం దక్షిణాది మేకర్లకు మాత్రమే సొంతమని ఇప్పటికే చాలా సినిమాలు రుజువు చేసాయి. సరిగ్గా ఈ పాయింట్ ని పట్టుకునే బాలీవుడ్ హీరోలు ఇటుగా టర్న్ తీసుకుంటున్నారు. షారుక్ ఖాన్ – అట్లీతో 'జవాన్' తీయడం వెనుక అసలు కారణం అదే. అమిర్ ఖాన్..సల్మాన్ ఖాన్ నటులు సౌత్ మేకర్స్ వైపు ఆసక్తి చూపించడానికి అదే కారణం. ఇంకా ఎంతో మంది బాలీవుడ్ నటులు తెలుగు.. తమిళ సినిమాలు చేయడం వెనుక స్ట్రాటజీ అదే. వాస్తవానికి ఇక్కడి ప్రతిభని కరణ్ జోహార్ లాంటి వారు బాలీవుడ్ కి తీసుకెళ్లిపోవాలని ముందుగానే స్కెచ్ వేసారు. కానీ అది గమనించిన రాజమౌళి ఆ ఛాన్స్ వాళ్లకి ఇవ్వలేదు. తాను తీసే ఏ పాన్ ఇండియా సినిమా అయినా తెలుగు నుంచే వెళ్లాలని బలంగా సంకల్పించి ముందుకెళ్తున్నారు. ఇంకా సుకుమార్.. ప్రశాంత్ నీల్..లోకేష్ కనగరాజ్ లాంటి వారు కూడా సొంత పరిశ్రమల నుంచి తమ సినిమాలు విశ్వవ్యాప్తం అవ్వాలని భావిస్తున్నారు.

# బాలీవుడ్ కూడా ఒక స్కాం అనేసాడు



500 కోట్లు.. 1000 కోట్లు అంటూ వసూళ్ల లెక్కలు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన అగ్రహీరో నటించిన రెండు సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టాయని ప్రకటించారు. అంతకుముందు కొన్ని సినిమాలకు ఇదే తరహా ప్రకటనలు వెలువడ్డాయి. అయితే ఈ ప్రచారాన్ని నమ్మేదెలా? ఇందులో నిజం ఎంత? ఆయా సినిమాల వసూళ్లు నిజంగానే ఆ స్థాయిని చేరుకున్నాయా? అంటే ఇప్పుడు సందిగ్ధత వ్యక్తమవుతోంది. బడ్జెట్లు.. బాక్సాఫీస్ ఓపెనింగులు.. తొలి వీకెండ్.. తొలి వారం వసూళు అంటూ నానా హంగామా క్రియేట్ చేస్తున్నారు. అయితే ఇవన్నీ నిజాలేనా? అంటే తాజాగా వివేక్ అగ్నిహోత్రి చేసిన కామెంట్లను బట్టి అదంతా ఉత్తుత్తేనని అనుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ తప్పుడు ప్రచారమేనంటూ.. మరోసారి అతడు డిబేట్ కి తెర లేపాడు. కాశ్మీర్ ఫైల్స్ – వ్యాక్సిన్ వార్ లాంటి రియలిస్టిక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అతడు. ఇప్పుడు వ్యాక్సిన్ వార్ ప్రమోషన్స్ లో అగ్నిహోత్రి కామెంట్లు హాట్ టాపిక్ గా మారాయి. పాయల్ ఘోష్ ప్రఖ్యాత దర్శకనిర్మాత వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తాజా వీడియోతో హిందీ చిత్ర పరిశ్రమలో ఆసక్తికర సంభాషణకు తెర తీసారు. ఈ వీడియోలో అతడు బాలీవుడ్ స్కామ్ అని సంబోధించాడు. ఈ చర్చలో ఇటీవల విడుదలైన ది వ్యాక్సిన్ వార్ వసూళ్లను స్కామ్ ఎలా ప్రభావితం చేసిందనే దానిపై ధైర్యంగా మాట్లాడాడు. చాలా సినిమాలకు హైప్ క్రియేట్ చేసి ప్రచారం చేయడం వల్ల ఇతర సినిమాలు సరిగా ఆడలేదనే భావన ప్రజల్లో ఉంటుందని కూడా అగ్నిహోత్రి ఆవేదన చెందాడు. నిజమే.. మా సినిమా 500 కోట్లు.. 1000 కోట్లు అని లెక్క చెబుతుంటే .. సాధారణంగా ఆదే సినిమాల విషయంలో ప్రజలు ఏమనుకుంటారో ఊహించగలం. ఇక అగ్నిహోత్రి వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానులు తమదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. ది వ్యాక్సిన్ వార్ లో నానా పటేకర్, సప్తమి గౌడ, రైమా సేన్, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం భారతదేశం వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన కరోనా క్రైసిస్ సమయంలోని కథను ఆవిష్కరించింది. పల్లవి జోషి – ఐ యామ్ బుద్ధ నిర్మించిన ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగులో 28 సెప్టెంబర్ 2023న విడుదలైంది.

# మెగాస్టార్-మెగా పవర్ స్టార్ 2024-25



మెగాస్టార్ చిరంజీవి -మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానుల్ని అలరించేది 2024 ముగింపులోనేనా? అలా సాధ్యంకాని పక్షంలో 2025లోనే సాధ్యమవుతుందా? తాజా సన్నివేశం నేపథ్యంలో తండ్రీ-కొడుకులు కూడా డైలమాలో పడ్డారా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' పై ఎలాంటి నీలి నీడలు కమ్ముకున్నాయో కనిపిస్తున్నదే. గత ఏడాదే మొదలైన సినిమా 2023 లో రిలీజ్ ఖాయమనుకున్నారు. కానీ అది జరిగే పని కాదని తేలిపోయింది. పాయల్ ఘోష్ మరి 2024 లోనైనా రిలీజ్ అవుతుందా? అంటే అదీ సందేహంగానే కనిపిస్తోంది. 2024 లో సాధ్యంకాకపోతే 2025లోనే అభిమానుల్ని అలరించేది అన్నది మరో వాదన. గేమ్ ఛేంజర్ విషయంలో అసలేం జరుగుతుందో అర్ధంకాని సన్నివేశం కనిపిస్తుంది. చివరికి చిత్ర నిర్మాత దిల్ రాజు కూడా రిలీజ్ కి వచ్చినప్పుడు చూసుకుందాం లే! అప్పటివరకూ ఆ డిస్కషన్ అనవసరమైంది అన్నట్లుగానే ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. దీంతో మెగా అభిమానుల్లో నిరుత్సాహం రెట్టింపు అయింది. అప్పటివరకూ 2033 లోసాధ్యం కాకపోతే 2024 ఆరంభంలోనైనా వస్తుందనే నమ్మకం ఉండేది. కానీ రాజుగారు వ్యాఖ్యలు..తాజా సన్నివేశం చేస్తుంటే అదైనా జరుగుతందా? అన్న కొత్త డౌట్ మొదలైంది. ఇప్పటివరకూ సినిమా షూటింగ్ ఎంత వరకూ పూర్తయిందో సరైన క్లారిటీ లేదు. ప్రస్తుతానికి షూటింగ్ జరగలేదు. తిరిగి ఎప్పుడు పునప్రారంభమవుతుందో కూడా తెలియన సన్నివేశం కనిపిస్తోంది.



# 4 రోజుల్లో 43 కోట్లతో "స్కంద"




టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం థియేటర్ల లో మంచి హెూల్డ్ తో దూసుకు పోతుంది. 4 రోజుల్లో ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 43.9 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. అయితే నేడు కూడా సెలవు దినం కావడం తో మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. ఈ చిత్రం లో యంగ్ బ్యూటీ శ్రీ లీల హీరోయిన్ గా నటించగా, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ లు కీలక పాత్రల్లో నటించారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మించడం జరిగింది. ఈ చిత్రం లాంగ్ రన్ లో ఎలాంటి వసూళ్లను రాబడుతుందో చూడాలి.

Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.